


# అందం వెనుక

అరిగే రామారావు



"అయితే ఇవాళ కూడా ఆమె నిన్ను చూచి వుమ్మేసి కిటికీ తలుపులుమూసుకుందన్న మాట!" అని పతి సిగరెట్టు పొగను విలాసంగా ఊదుతూ కుర్చీలోకి వెనక్కి జారగిల పడి నా వంక చూచి నవ్వాడు.

పతి నవ్వు చూడగానే నాకు వళ్ళు మండుకు వచ్చింది. నేనింత సీరియస్‌గా చెప్తున్న విషయాన్ని ఇంత తేలిగ్గా తీసికుంటాడేం? నన్నర్థం చేసుకోడేమిటి? అసలే పరాభవాగ్నిలో కాలిపోతున్న నన్ను పతి నవ్వులోని హేళన మరింతగా బాధ పెట్టింది.

నేను ముగం ముడ్చుకుని మాటాడకుండా కూర్చున్నాను. పతి సిగరెట్టు దమ్ము గట్టిగా పీలుస్తూ నావంక సూటిగా చూచి ఇలా అడిగాడు:

"అయితే రాము నిన్నొక విషయం సూటిగా అడుగుతాను సమాధానం చెప్తుతావా?"

ఏమిటన్నట్టు తల ఎత్తి అతని వంక చూశాను.

"నీవు ఆమెను ప్రేమిస్తున్నావా?"

ఈ ప్రశ్న నాకెంతో అసందర్భంగా తోచింది. నేనామెను ప్రేమించటమేమిటి? అందునా ఆమె లాటి అనాకారినా నేను ప్రేమించటం? నేను ఈ ఊరొచ్చిన ఈ పదిహేను రోజుల్లోను నేను కనిపించి

లావు జేసింది ఆయింటి వాతావరణమే. ఆమెకు అక్కలు అన్నలు, చెల్లెండ్లు, తమ్ముళ్ళు ఉన్నారు. అందరిలోకీ ఆమె దురదృష్టవంతురాలు. చిన్నప్పట్నుంచి ఇక తండ్రి మినహా ఆ యింటిలో ఆఖరికి కన్న తల్లి దగ్గర్నుంచి అందరూ ఆమెను ఈసడించుకునే వాళ్లే! ప్రతి నిముషం ఆమె అంద విహీ-

## అందం వెనుక

నతను గుర్తు చేస్తారు. హేళన చేస్తారు. దెప్పి పొడుస్తారు. ఏడిపిస్తారు. చిన్నప్పట్నుంచి భయం బయటికి వెళ్ళదు. చదువు అబ్బలేదు. ఎప్పుడూ ఇంట్లో ఏ మూలో కూర్చుంటుంది. ఆమె కని





## ఉత్తమ చికిత్స

ఏ కారణముల చేతనైనా ధాతునష్టం చెంది, దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే 15 నయాపైసల స్టాంపుతో సంప్రదించండి :

డా. ఎ. పూర్ణచంద్రరావు, N.D.F.N.F-U. (Ceylon)

సెక్సు స్పెషలిస్టు,

నాగేశ్వరరావు పంతులు రోడ్, పూర్ణాపిక్చర్సునద్ద, గాంధినగరం, విజయవాడ-3



# కాని ప్రతివారు మీ జుత్తును చూస్తారు

పియర్లైన్ లావెండర్ బ్రిలియన్‌టైన్‌తో దువ్వి నప్పుడు. నిజమైన ఫ్రెంచి లావెండర్ నుండి తయారు చేసిన ఆహ్లాదకరమైన దాని సువాసన మీకు వస్తుంది.




BR 8

TEL

## పియర్‌లైన్ లావెండర్ బ్రిలియన్‌టైన్

Pearline Paris Private Ltd. P. O. Box 493, Bombay 1.


పిస్తే చాలు ఇంట్లో వాళ్లు కస్సుమంటారు. అందుకని ఆమె ఎవరికీ కనిపించదు. అలా ఆ ఇంట్లో వాళ్లంతా ఆమె బ్రతుకును చీకటిమయం చేశారు. ఆమె మీద వెలుగు పడే ద్వారాలన్నింటినీ తలా ఒకటి మూసివేశారు.

ఆమె విషాదగాథ నా గుండెను లోతుగా కోయటం మొదలుపెట్టింది. ఆమె తలపు చేతనే మనస్సంతా ఆర్ద్రమై పోతుంది. జాలి పెల్లుబుకుతుంది. అయ్యో పాపం అనిపిస్తుంది. ఆమె కేదన్నా సహాయం చెయ్యాలి ? ఎలా చెయ్యాలి ? .... కొన్ని రాత్రుళ్ల దీర్ఘాలోచన తర్వాత ఒక తీర్మానానికి వచ్చాను. ఆమెలోని ఇన్‌ఫీరియార్టీ కాంప్లెక్సును పూర్తిగా తీసివేయాలి. ఆమెను మామూలు మనిషిగా తయారు చెయ్యాలి. ఆమెకు జీవితంలో అభిరుచి కల్పించాలి. జీవితం మీద, భవిష్యత్తుమీద ఆశలు పెంచుకునేటట్లు, వెలుగులను పంచుకునేటట్లు, ఆసక్తి కలిగించుకునేటట్లు చెయ్యాలి. తనూ ఒక ఆడదనే విషయాన్ని ఆమెకు గుర్తు చెయ్యాలి. తనకూ అందరి ఆడవాళ్లలాగే అందం ఉంది. తన అందంలోనూ ఆకర్షణ ఉంది. మగవాళ్లు తన అందానికి ఆకర్షితులవుతారు. ప్రేమిస్తారు. తనది చీకటి బ్రతుకు కాదు. తన బ్రతుకులోనూ వెన్నెలలు కాస్తాయి, గులాబీలు పూస్తాయి .... ఇంట్లో వాళ్లను, అవసరమయితే బయటివాళ్లను ఎదిరించగల్గే బలాన్ని ఆమె కియ్యాలి. ఆమె బ్రతుకును చీకటిచేస్తూ మూసివేయబడ్డ ద్వారాలన్నింటిని మరల తెరవాలి .... ఇదీ, ఆమెమీద నేను చెయ్యాలనుకుంటున్న ప్రయోగం.

మర్నాటినుంచే ఆమెమీద నా ప్రయోగం మొదలుపెట్టాను.

ఆరోజామె తల చిక్కు తీసుకుంటూ వాళ్ల కిటికీ దగ్గర నిలబడి ఉంది. నేను మా మేడపయిన నిలబడి ఉన్నాను. నన్ను చూసి ఉమ్మేసి కిటికీ తలుపులు బాదుకుని వెళ్లిపోయింది. నేను అలాగే అక్కడే నిలబడి ఉన్నాను. అరగంట గడిచింది. ఆమె ఎందుకనో బాల్కనీలోకి వచ్చింది. నన్ను చూచింది. ఆమె విరబోసుకున్న జుట్టులో ఏవో అందాల్ని చూస్తున్నట్లుగా చూశాను. గిరుక్కున వెనక్కు తిరిగి వెళ్లిపోయింది. మరో పది నిముషాలకు కిటికీలోంచి తొంగిచూచింది. నేను ఆశగా ఆమెవంక చూశాను. మొగం చిట్లించి ఉమ్మేసి వెళ్లిపోయింది. ఆమె ప్రతి పది నిముషాల కొకసారి కిటికీలోంచో, బాల్కనీలోంచో, వారగా తీసిఉన్న తలుపు సందులోంచో నేనున్నానో లేదో నని చూస్తూనే ఉంది. నేను ఆమెకోసం నిరీక్షిస్తున్నట్లుగా తదేకంగా వాళ్ల మేడవంకే చూస్తూ అలాగే నిలబడి ఉన్నాను. నేనారోజు మూడు గంటల్లో మూడు సిగరెట్టు పెట్టెలను తగలేస్తూ నిలబడ్డచోట్లే నిలబడ్డట్లే ఉన్నాను.

'ఏరా బ్రదర్, ఇక్కడ కాపు కాశావు ?' అన్నాడు మా పతి. నేను నవ్వి ఊరుకున్నాను.

నేను, ప్రతిరోజూ మామూలుగా ఆమెకు ఇంట్లో పనులన్నీ అయిపోయి తీరిగ్గా ఉండే సమయాలల్లో మా మేడమీద ఆమెకోసం నిలబడి, నట్లు నిలబడుతున్నాను. నేనామె కోసమే అక్కడ నిలబడుతున్నానని ఆమె ఖాయం చేసుకుంది. ఆమెలో క్రమక్రమంగా మార్పు వస్తుంది. ఇది

# అందర వెనుక

27 వ పేజీ తరువాయి

పెద్ద సినిమా డైలాగ్! నాకు కోపం వచ్చింది. అబ్బ ఎంత ఆశ? పూరికే తనవంక చూచి నవ్వినంత మాత్రాన పాదాలచెంత ఇంతచోటు ఇస్తాను అని ఎలా అనుకుంది. ఆడది అర్థించినంత మాత్రాన ఆ 'ఇంత చోటును' దానం చేసేటంత త్యాగబుద్ధి కాని, ఆ బలహీనతగాని నాకులేదు. నేనామెను ప్రేమించటంలేదు. నేను ప్రేమించేవారికి 'ఇంత ఏం కర్మ, నన్ను నేను అర్పించుకుంటాను. ఆమె అంటే నాకు జాలీ, సానుభూతీ ఉన్నాయి. మరం తకుమించి మరేమీ లేదు. ఈ మాటలనే ఎంతో మృదువుగా, ఆమె అర్థంచేసుకునే విధంగా చెప్పాను.

నేనేదో అబద్ధం చెప్తూతున్నట్లు, వినకూడనీ మాటను వింటున్నట్లుగా ఆమె నావంక చూచింది. ఆ చీకట్లో అలా చూచినట్లు అనిపించింది. ఆమెకిది పెద్ద షాక్! కాదనను. నేనుమాత్రం ఏంచేయను?

'నా మీద మీకు జాలీ, సానుభూతి తప్ప మరేమీ లేదా?' ఆమె కంఠంలో వణుకు స్పష్టంగా వినిపిస్తోంది.

నేను సమాధానం ఇచ్చాను.

'మరి నావంక రోజూ ఎందుకు చూస్తున్నారు? ఎందుకు నవ్వుతున్నారు?'

'జాలీ— సానుభూతీ—' ఆ రెండు మాటలను అన్నిసార్లు అనుకోవటం అనటం నాకే ఎబ్బెట్టుగా ఉన్నాయి.

'జాలీ, సానుభూతి! మా పనిమనిషికి, క్రింది వాటా పిన్నిగారికికూడ నేనంటే జాలి ఉంది. ఎవరి జాలి నాకేం కరగపెట్టలేదు. మీరూ ఆ జాలే మూప టానికి ఇన్నిలా మభ్యపెట్టారా? నాలో ఇన్ని ఆశలు కల్పించారా?' ఆమె కంఠంలో చిరాకు, బిగపట్టుకున్న ఏడుపు ధ్వనించాయి.

"మీరు అనవసరంగా ఉద్రేకపడకండి. సావధానంగా నేను చెప్పేది అర్థంచేసుకోడానికి ప్రయత్నించండి—'

"మీరు చెప్పేది జాలీ - సానుభూతీ - అంతేగా?"

నేనేమీ మాట్లాడలేదు.

'ఈ మాటలు వినటానికి నేనే సమయానా ఇలా రానవసరంలేదు, మీ మాటలు సావధానంగా విన వల్సిన అవసరమూలేదు -' అంటూ ఆమె విసురుగా లేచి నిలబడింది.

గుమ్మం దాటుతూ, 'ఒక్కమాట! ఇంకెప్పుడూ ఇతర్ల జీవితాలతో ఆటలు ఆడటానికి ప్రయత్నించకండి—' అని విసురుగా మెట్లు దిగి ఆ చీకట్లో కలసిపోయింది.

ఆ మర్నాడు ఆశ్చర్యకరమైన సంఘటన జరిగింది. ఆమె ఇంట్లో కనిపించటం లేదట. నలుగురూ నాల్గు రకాలుగా చెప్పుకున్నారు. — ఎవరితోనో లేచిపోయిందని, కాలవలో దూకి ఆత్మ హత్య చేసుకుందని, వాళ్లన్నయ్య ఇంట్లోంచి తరిమే శాడని, ఎవరో మూడవ పెండ్లి ముసలాడికిచ్చి గప్‌చిప్‌గా పెండ్లిచేసి పంపించారని. వూరి కెళ్లిన పతి తిరిగివచ్చాడు. జరిగిన సంగతంతా చెప్పాను. అంతా విని, నన్ను దుయ్యబట్టటం మొదలు పెట్టాడు. ఆమె ఏ ఆత్మహత్య చేసుకుని ఉండి వుంటే ఆ పాపమంతా నీదే అన్నాడు. ఏదో పెద్ద పోటు రాయుడిలాగా ఆమె జీవితమంతా ప్రయోగం చేస్తానని, ఆమెలో లేని ఆశలు కల్పించి, నమ్మించి, మోసంచేసి ఆమెను నీ పొట్టన పెట్టుకున్నావు. అన్నాడు. నీవు అనవసరంగా జోక్యం కలిగించుకోకుండా ఉన్నట్లయిదే తన చీకటి బ్రతుకేదో తానే బ్రతికేది. వాళ్లనాన్నే ఏ సంబంధమో చూచి పెండ్లి చేసేవాడు— అని ఎన్నెన్ని మాటలో అన్నాడు. వాడన్న మాటలన్నింటికి నా సమాధానం, చిరునవ్వు మాత్రమే.

నాల్గు సంవత్సరాలు గడిచాయి. ఈ నాలుగు సంవత్సరాలల్లో ఎన్నో సంఘటనలు జరిగాయి. నేను పనిచేస్తున్న కంపెనీ దివాళా తీసింది. నా ఉద్యోగం వూడింది. ఎన్నో చిన్న చిన్న ఉద్యోగాలు చేసి ఆఖరికి ఈ ఉద్యోగాన్ని సంపాదించాను. ఈ సంవత్సరమే పెండ్లికూడా చేసుకున్నాను. విజయ నాకన్ని విధాల తగినభార్య. నాక్కాబోయేభార్య ఎంత అందంగా ఉండాలని కలలు కన్నానో, అంతకు రెట్టింపు అందగలది నా భార్య. పైగా బి.ఏ. దాకా చదువుకున్నది. నాకర్థమయింది. నన్నర్థం చేసుకుంది. నాకింకేమి కావాలి?

నాకీ అడవి ప్రాంతాలల్లోకి బదిలీ అయింది. అందమైన ప్రకృతి, ప్రశాంతమైన వాతావరణం ఒక చక్కటి ఇల్లు అద్దెకు తీసికున్నాను. ఈ వూర్లూ,

---

రాముడు: కుక్కకి ఉన్న విశ్వాసం కూడా నీకు లేదు. మా కుక్కకి నేనంటే ఎంత అభిమానమో చూడు...

గోపీ: ఔను. వాటికి జాతి అభిమానం జాస్తి...

కె. రంగారావ్ (కాకరపర్రు)

---

ఈ ప్రాంతాలూ, అక్కడి ఋల్లు, విజయకెంతో నచ్చినాయి ..... అప్పుడే ఒకనెల గడచిపోయింది ఈవూరుకు వచ్చి. మాసాంతం లెక్కలను మా హెడ్ ఆఫీసులో అప్పగించటానికి పట్నం వెళ్లాను. ఈ నాల్గు రోజులు ఒక్కదాన్నే ఎలా గడపాలని బిక్క మొహంవేసిన విజయకు ధైర్యంచెప్పి వీలయినంత తొందరలో వస్తాను అని బయలుదేరాను.

ఆఫీసులో పనులు మూడు రోజుల్లోనే పూర్తి చేసుకుని విజయకు చీరె, పూలు కొనుక్కుని ఈవూరికి బయలుదేరాను. వూర్లోకి వచ్చేసరికి సాయంత్రం నాల్గు గంటలయింది. రైలు దిగి దిగటంతోనే ఇంటికి బయలుదేరాను. ఇంటికి వచ్చేసరికి తాళం వేసి ఉంది. ఈ క్రొత్త వూళ్లో విజయ ఎక్కడికి వెళ్లినట్లు? షికారుకెళ్లిందా? ఒక్కర్తే వెళ్లదే అనుకుంటూ ఇంటిముందు వరార్లో వేస్తున్నాను.

నన్ను చూచి ఎదురింటి ముసలాయన నాదగ్గర కొచ్చి తాళంచేయి ఇచ్చాడు.

'తాళంచేయి మీకిచ్చిందా? ఎక్కడికెళ్లింది?' తాళంచేయి అందుకుంటూ అడిగాను.

'మీరాసంచి ఇంట్లో పెట్టిరాండి చెప్తాను.' అన్నాడు.

నాకేమీ అర్థం కాలేదు. ఎక్కడికెళ్లింది అంటె సంచి పెట్టిరాండి చెప్తాను అంటాడేమిటి? కాస్త విసుగ్గా ఆయన వంక చూశాను. పాపం ఆయన నా ఉద్దేశం గ్రహించినట్లున్నారు. క్రిందకు చూస్తూ మెల్లగా అన్నాడు: 'అమ్మాయి ఆసుపత్రిలో ఉంది. సంచి పెట్టి రాండి. ఇద్దరం కలసి వెళ్లుదాం—'

విజయ ఆసుపత్రిలో ఉండటమేమిటి? అంతా అయోమయంగా ఉంది. లోపల సంచి పడేసి, తాళం వేసి వచ్చాను.

దారిలో మెల్లగా ఆయన చెప్పారు. నిన్న ఉదయం విజయ వంట చేస్తూ వళ్లు కాల్చుకుందట. ఇరుగుపొరుగు వాళ్లంతా వచ్చి ఆమెను ఆసుపత్రిలో జేర్పించారట. ఈ మాట వినేసరికి నాకు ప్రపంచమంతా చీకటి అయిపోయింది. నడక ఆగి పోయింది. తల తిరిగినట్లయింది. ఆయన నా భుజంమీద చేయి వేసి 'కంగారు పడకు బాబు, అమ్మాయికి ప్రాణాపాయం ఏమీ లేదు. ఇప్పుడు బాగానే ఉంది—' అని ఓదార్చాడు.

ఎలాగో ఆయన వెంట నడిచి ఆసుపత్రికి చేరు చేరుకున్నాను. విజయ ఉన్న గదిలోకి నన్ను తీసి కెళ్లారు. విజయ మంచం ప్రక్క కుర్చీలో కూర్చుని ఎవరో ఒకామె బత్తాయి తొనలు వలిచి పెడుతోంది. నన్ను చూచి ఆమె లేచి నిలబడింది. నేను మంచం దగ్గరికెళ్లాను. మెడవరకు తెల్లటి దుప్పటి కప్పబడి ఉన్నది విజయ. విజయ మొగం చూశాను. నా విజయేనా? ఎవర్నో చూపించి నా విజయ అంటున్నారా? నా విజయ ఇంత వికృతంగా ఉంటుందా? మొగమంతా నల్లగా మాడిపోయి.... విజయ, అవును విజయే!

'విజయా!' అంటూ మంచం ప్రక్కన కుప్పకూలి పోయాను. నా వెంట వచ్చిన ముసలాయన నన్ను పట్టుకున్నాడు. ఏవేవో ధైర్య వచనాలు పలుకుతున్నారు. విజయ దిండులో తల దూర్చుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది.

'ఇలాంటి సమయాల్లోనే ధైర్యంగా ఉండాలి బాబు!.... జోగారావు గారి భార్య ఆ శ్రీదేవిగారే అమ్మాయిని ఆదుకుని అప్పటికప్పుడు ఆసుపత్రిలో చేరిపించారు. నిన్నా, ఇవ్వాళ్లంతా ఆమెగారే విజయ దగ్గర ఉన్నారు—' అని ఆ ముసలాయన, నేను లోపలికొచ్చేముందు విజయ మంచం దగ్గర కూర్చుని ఉన్నామెను చూపించి అన్నారు.

అప్పుడు ఆమె వంక చూశాను. ఈమె.... ఈమెను చూచిన గుర్తు.... అవును, 'ఆమే' విజయవాడలో, నారూం ఎదురుగా ఉన్న ఆమె. ఆ రాత్రి నాచేత నిర్దాక్షిణ్యంగాఅవమానింపబడినామె! అందరూ చచ్చిపోయింది, ఎవరితోనో లేచి పోయింది అని అనుకున్నామె!

అబ్బ ఎంతగా మారిపోయింది? బక్కగా, నక్కగా ఉండే ఆమె, ఇప్పుడెంత గుండ్రంగా, బొద్దుగా తయారైంది! ఆనాటి దీనత్వం ఎక్కడికిపోయింది? ఆనాడు లేని ఈ శోభ ఆమెకెక్కడ్నుంచి వచ్చింది? పలచటి నుదురు మీద గుండ్రంగా పెట్టుకున్న కుంకుమ జ్యోతిలాగా వెలుగుతుంది. కండ్లల్లోని వెలుగులు బుగ్గల మీదుగా జారుతున్నాయి. పలచటి పమిట వెనుక మంగళ సూత్రాలు తళతళ మెరుస్తున్నాయి.... ఆమె కూడ నన్ను గుర్తుపట్టినట్లుంది.

నేనామె వంక తదేకంగా చూడటం చూచి తల వంచు కుంది.

నా చూపులు ఆమె మీదనుంచి విజయ మీదకు మళ్లాయి.

వెయ్యి మంది ఆడవాళ్లల్లో వెతికినా కనిపించని గొప్ప అందం నా చేతుల్లో ఉంది, నావడిలో ఉంది, నా గుండెల మీద ఉంది, నా అందాల భార్యలో ఉంది— అని ఎన్నో రాత్రుళ్లు, ఎన్నో మార్లు నాలో నేను అనుకుని మురిసి పోయిన విజయ అందం ఇప్పుడు నాముందు మాడి మసి బొగ్గులాగా తయారయి ఉంది. అందం మీద ఎన్నో ఊహాలు పెట్టుకుని, అందమైన భార్యను పొందగలిగాను కదా అని నాలో కరుడు కట్టిన గర్వం పలచబడి నీళ్లు కారుతుంది.

పయిగా పుండు మీద కారం చల్లినట్లు, ఇకనాకు అందవిహీన అని నాచే తృణీకరింపబడిన శ్రీదేవి, ఆనాడు నేను జాలిపడి సానుభూతిని కనబరచిన శ్రీదేవి ఇప్పుడు నా ఎదుట నేనూహింపని అందంతో ప్రమాదవశాత్తు కురూపిగా మారిన నా భార్యకుప చర్యలు చేస్తూ, నా వంక జాలిగా చూడటం, తన సానుభూతిని ప్రదర్శించటం—ఇంతకంటే అవమానం మరేముంటుంది? మరి ఇంకో క్షణం కూడా అక్కడ నిలబడలేక పోయాను. బయటికి వచ్చేశాను.

* * *

ఇంటికి వచ్చి పడుకున్నాను. విజయ నా భార్య అని తెలుసుకున్నాక, శ్రీదేవి మరిక విజయను చూడకుండా, ఇప్పుడు చేస్తోన్న ఈ సహాయం మాని వేస్తే బాగుండుననిపించింది. ఆమె కోపగించుకోవాలి. కనీసం దీనికితోడు నాకింకా ఏదయినా ఆపత్తును తెచ్చిపెట్టాలి. ఆమె సహాయ సానుభూతులను నేను స్వీకరించ లేను....

కాని, నాకా రాత్రి శ్రీదేవి ఇంటివద్దనుండి భోజనం వచ్చింది.

మర్నాటి ఉదయం శ్రీదేవి భర్త జోగారావు నన్ను పరామర్శించడానికి వచ్చాడు. శ్రీదేవిలోని ఇప్పటి హుందా, శోభ ఇతని సహచర్యం వల్ల వచ్చినాయేమోననిపించింది. ఇతడ్ని చూచిన తర్వాత శ్రీదేవి నాకంటే అందగాడ్నే భర్తగా పొందింది. జోగారావు నిర్మలంగా నవ్వుతాడు. ఎదుటవారికి విసుగు కలిగించకుండా ఎంత సేపయినా ఉత్సాహంగా మాటాడే నేర్పు జోగారావులో ఉంది. అతను ఇక్కడ కలప వ్యాపారం చేస్తున్నాడంట. అడవిలో చెట్లు కొట్టించి కలపను బస్తీకి పంపుతున్నాడట. ఈ వ్యాపారం మంచి లాభసాటిగా ఉందట. రెండు లక్షలదాకా సంపాదించాడట— "ఈ వ్యాపారం మీద విసుగు పుట్టుతుంది మాష్టారు! నేనూ శ్రీదేవి మా ఇద్దరికి ఈ రెండు లక్షలు చాలవు. ఏమిటో ఈ అడవి, చెట్లు కలప వ్యాపారం— 'నాన్‌సెన్స్' పట్నానికి పోయి జల్సాగా ఉందాం అంటే శ్రీదేవి వప్పుకోదు. ఆమెకు ఈ కొండల మధ్యన ఉన్న ఈ వూరెంతగానో నచ్చింది..."

ఇలా చెప్పుకుంటూ పోతున్నాడు అందగాడూ రెండు లక్షలకు ఆసామీ అయిన ఇతడ్ని పొందిన శ్రీదేవి అదృష్టవంతురాలనిపించింది.

అరగంట గడచిన తర్వాత, 'వస్తాను మాష్టారు' అనిలేచి నిలబడి, మళ్లీ ఏదో గుర్తుకు వచ్చిన వాడిలాగా పోజు పెట్టి, మళ్లీ కుర్చీలో కూర్చున్నాడు.


'వయాం వెరి సారీ సార్! అసలు నన్ను శ్రీదేవి పంపింది ఒకందుకు. నేను వచ్చి అసలు విషయం వదిలేసి ఏవేవో చెత్త మాటాడాను. అసలు శ్రీదేవి నన్నెందుకు పంపిందంటే వన్ మినిట్, అని జేబులోంచి సిగరెట్టు కేస్ తీసి సిగరెట్టు వెలిగించి మళ్లీ మొదలు పెట్టాడు.

'నేనేదయినా సీరియస్ విషయాన్ని గురించి మాటాడాలి అంటే సిగరెట్టు తాగుతూ కాని మాటాడలేను! అలాటి విషయాలు మాటాడేప్పుడు సిగరెట్లు త్రాగటానికి మాత్రం పర్మిషన్ ఇచ్చింది శ్రీదేవి. అసలు విషయంలోకి వద్దాం—' అని విజయ గుడ్డలకు నప్పించుకోవటం, పనిపిల్ల కేకలు వేస్తూ లోడ్ను మీదకు రావటం, అప్పుడే అటువయిన్నాగా షికారు వెళ్లుతున్నా తానా, శ్రీదేవి విషయం తెలుసు


# మీ పాపకు సక్రమంగా

# గ్రైమిక్స్ యివ్వండి

## అతడు ఆరోగ్యంగా ఆనందంగా వుండేలా చూడండి



## శూలనొప్పి, వాతము, అజీర్ణవ్యాధులనుండి గ్రైమిక్స్ మీ పాపను రక్షించును

ఆరోగ్యకరమైన, చురుకైన పిల్లలుగా పెరిగేటందుకు అధిక సంఖ్యాకులగా తల్లులు తమ పాపలకు సక్రమంగా యిపుడు గ్రైమిక్స్ యిస్తున్నారు.

జ్ఞాపకముంచుకొనండి, మీ బిడ్డ ఆరోగ్యంకోసము గ్రైమిక్స్ యివ్వండి.

# గ్రైమిక్స్

బూట్స్ (Boots) వారిచే తయారుచేయబడింది మరియు లక్షలాది తల్లులచే నమ్మబడింది

NAS.686a

కుని లోపలికి రావటం, విజయని ఆసుపత్రిలో జేరిపించటం ఇవన్నీ చెప్పాడు.

'భగవంతుడంటే నాకందుకే కోపమండి! తను సృష్టించిన అందాన్ని చూచి, తానే కళ్లల్లో నిప్పులు పోసుకుంటాడేం? ఛా—ఛా— ఏవిటోండి! దేముడ్ని గురించి ఏమన్నా అంటే శ్రీదేవి వప్పుకోదు—మీకు తగిలిన ఈ షాక్ చాల గట్టిదే! ఇలాటి విషయాల్లోనే ధైర్యంగా ఉండాలి—' అని, కాలుతున్న సిగరెట్టు వంక నిశ్చలంగా చూస్తూ మళ్లీ ఇలా అన్నాడు:

'అందం అనేది ఉంది చూశారు. చాలా అశాశ్వతమైనదండీ. ఇప్పుడు ఉంటుంది, మరో క్షణంలో సర్వనాశనం అవుతుంది. అందుకనే నేను అందానికి చాల తక్కువ విలువను ఇస్తాను. మనిషికి కావల్సింది పయి అందం కాదు హృదయం లోపలి అందం కావాలి. నేను బాహ్య సౌందర్యానికంటే ఆత్మ సౌందర్యానికే ఎక్కువ విలువను ఇస్తాను. అందుకే నాల్గు సంవత్సరాల క్రితం విజయవాడ రైల్వే స్టేషన్లో కనిపించిన శ్రీదేవి ఈనాడు నాకు భార్య కాగలిగింది... ఈ విషయంలో నేను మీకెంతోరుణపడి ఉన్నాను రాత్రి శ్రీదేవి అన్నీ చెప్పిందిలెండి. అసలామెలో ఇంత మార్పును తిసికొచ్చింది మీరేనట్టగా, గుడి— చీకట్లో ఉన్న మాణిక్యాన్ని బయటికి లాగారు. ఈరోజు శ్రీదేవి మాణిక్యంలాగా మెరుస్తూ నా జీవితాన్నంతా మెరిపిస్తోంది. నిజంగా శ్రీదేవి అన్నట్లు మీరామె మీద ఆ ప్రయోగం చేసి ఉండకపోయినట్లయితే ఆమె ఆ చీకట్లోనే మ్రగ్గి పోయేది!'

జోగారావును సాగనంపటానికి గేటుదాకా వెళ్లాను. అప్పుడతను అన్నాడు. 'నేను చెప్పేది ఒక్కటి మాష్టారు. ఈ నాడు విజయగారు ప్రమాదవశాత్తు అందవిహీన అయినప్పటికీ ఆమెలో మీ స్థానం చెరగలేదు. ఇంకా బలపడిఉంటుంది. అవునా? దట్సాల్! ఒక స్త్రీ ఆమె గొప్ప అందకత్తె కానీయండి— అనాకారే కానియ్యండి? ఆమె మిమ్మల్ని అతి నిర్మలంగా, గాఢంగా లోతుగా ప్రేమిస్తోందన్న భావం మీకెంత తృప్తిని కలిగిస్తోందో ఆలోచించండి. చాలండి, ఆ తృప్తి మీకు చాలు—ఎన్ని అపజయాలనైనా ఎదుర్కోవచ్చు....'

నాకూ అంతే అనిపించింది. విజయ నన్ను గాఢంగా ప్రేమిస్తోంది. ఆమె హృదయం చేసే ప్రతి స్పందనలోనూ నా ప్రేమే! ఆమె ప్రతి జీవనాడికలోలూ నేనే పారుతున్నాను—— చాలు. నాకింకేమీ అక్కర్లేదు. అశాశ్వతమైన అందం కంటే శాశ్వతమైన నిర్మల ప్రేమకే విలువ ఎక్కువ. అది నాకు దక్కింది. అదృష్టవంతుడ్ని! నా గుండెల మీదనుండి పెద్ద బరువు దింపినట్లయింది. ఆ రోజు తేలికపడ్డ హృదయంతో ఆసుపత్రికెళ్లి పళ్ళు ఇచ్చి, విజయను చూచి వచ్చాను. ఆ రాత్రి కూడా శ్రీదేవి ఇంటి దగ్గర్నుంచి కారియర్ వచ్చింది. తృప్తిగా భోంచేశా. వక్కపొడి కోసం అలమర తలుపు తీశా. వక్కపొడి డబ్బా మామూలుగా ఉండే స్థానంలో లేదు. వక్కపొడి డబ్బాకోసం వెతుకుతుంటే గంధపు చెక్క పెట్టెలో ఒక ఉత్తరం కనిపించింది. విజయకు తన స్నేహితురాలు వ్రాసిన ఉత్తరం. చదవకూడదనుకుంటూనే చదివాను.

'నాల్గు రోజుల క్రితం సాగర్ కాశ్మీర్నుండి వచ్చాడు. అతడికి నీ పెళ్లి సంగతి తెలిసింది. అతడ్ని ప్రేమించినట్లు నటించి మోసం చేశావని ఇంకా ఎన్నెన్నో అన్నాడు. అతడికి నీవు రాసిన ఉత్తరాలన్నీ నా ముందే తగులబెట్టి వెళ్లిపోయాడు. ఆ రాత్రి అతడు విషం త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు....'

అర్థమయింది! ప్రమాదవశాత్తు విజయకు వళ్ళు కాలలేదన్నమాట! ఆత్మహత్య విఫలమయిందన్నమాట !

..... జోగారావు అన్న ఆ 'తృప్తి' కూడా నాకు మిగలలేదు. అందుకు కూడ నేను నోచుకోలేదు. ★

---

## కూలిన గోడలు

33 వ పేజీ తరువాయి

వాడికా గర్వం చాలలేదు. తన భావం వీళ్ళ కందరికీ అర్థమైందో లేదో !—"భలే ! భలే ! నాకు బంగారం గొలుసు దొరికిందోయ్ ! బంగారం గొలుసు ! వంద రూపాయల గొలుసు." అంటూ గంతులేశాడు.

"గంతులకేం గాని వెళ్లి ఆపనేదో వెయ్యండి మామయ్య కేకలేస్తాడు" సుందరమ్మగారు మనవణ్ణి మందలించింది.

కృష్ణుడు మాత్రం మళ్ళా తోటలోకి వెళ్లకుండా వాళమ్మ దగ్గరికి వెళిపోయాడు.

మధూ వాళ్ళ ఇంటికి వచ్చాక సావిత్రి మధుని పిల్చి అడిగింది. "నీ కేదో గొలుసు దొరికిందటగా ?"

'నిజమే చిన్నత్తా ! తోటలో దొరికింది. వంద రూపాయలు ఉంటుందిట. మా అమ్మమ్మ చెప్పింది." గర్వంగా సంతోషంగా అన్నాడు మధు.

"ఆ గొలుసు మా నాన్నదే అని నాయనమ్మ చెప్పలా ? మా కిచ్చెయ్." ఊపిరి బిగబట్టుకుని అనేశాడు కృష్ణుడు. మధు తెల్లబోయాడు మొదట—"అయితే నాకు దొరికిందిగా ? వీ నాన్న పారేసుకున్నాడు. నేనేం మీ నాన్నదగ్గర తీసుకున్నానా ?" విసురుగా అన్నాడు.

సావిత్రి కాస్త బతిమలాడుతున్నట్టు అంది. "ఎవరి వస్తువన్నా పోతుందే అనుకో. దొరికినప్పుడు వాళ్ళ కిచ్చెయ్యొద్దు ?—కంసాలికి కబురు పంపించాను. వస్తూనే ఉంటాడు—చిన్నదాని చేతులకు ఒత్తులు చేయించాలి. అది తెచ్చి యిచ్చెయ్."

మధుకి మతి పోయింది.

"అదేమిటి అలా చూస్తావ్ ? నీకు దొరికిన గొలుసు సుధా వాళ్ళ నాన్నగారిదేగా ?, మాది మాకు ఇవ్వటానికేం ?"

మధు తేరుకున్నాడు. ఖచ్చితంగా అన్నాడు—

"ఆ గొలుసు మా అమ్మమ్మదే ! మామయ్య మెడలో వేసిందే గాని మామయ్యదేం కాదు."

"ఇది మరీ బాగుంది."

"కాకపోతే కృష్ణుడి వేలికి ఉన్న ఉంగరం వాడిదేనేమిటి ? వాడు దాన్నేం చేసినా నువ్వు వూరుకుంటా వేమిటి ?"

"నీ స్లీడరు కబుర్లకేం గాని ముందు అది తెచ్చి యివ్వు."

"నేను యివ్వను. ఆ ఒత్తులేవో మా సుశీలే చేయించుకుంటుంది."

"పెద్దవాళ్ళ ఒత్తులు చేయించుకోరుగా ?" కృష్ణుడికి ఉపాయం దొరికిపోయింది.

"కాకపోతే సుధ చెవులకి ఉన్న జూకాలాంటివి చేయించుకొంటుంది."

సావిత్రి కోపంగా చూసింది—"అంతేనా ? మీ పెద్ద మామయ్యకు చెప్పమంటావా ?"

"ఆ. చెప్పుకో. గొలుసు దొరికింది నాకా ? నీకా ?"

"అనవసరంగా దెబ్బలు తినకు." ఓ ఛాన్సు చూద్దామనుకొంది సావిత్రి.

"నాకేం భయంలేదు ...."

అంతలో ఆ గొలుసు రెక్కలు కట్టుకువచ్చి సావిత్రి ఒళ్లో పడింది. సుందరమ్మగారు కోపంగా గొలుసు కోడలి మీదికి విసిరేసింది.

"అమ్మమ్మా !" శక్తి ఉన్నంతవరకూ అరిచాడు.

"చాలుగాని నోరు మూసుకు బడికి వెళ్ళు."

"నా గొలుసు ఎందుకు ఇచ్చేశావ్ ?"

"ఈ గొలుసే మనల్ని ఉద్ధరిస్తుందా ? అయిన ఆస్తిపాస్తులన్నీ నాశనమై పోతే ...."

"సుశీలకేమన్నా చేయించుకోమా ? రాధకి చేయిస్తున్నారుగా ?" మధు కళ్లల్లో నీళు తిరిగి వంత పనైంది.

"నువ్వు పెరిగి పెద్దవాడివై కష్టపడి సంపాదించి చేయిద్దు గానిలే. ఎందుకొచ్చిన గొడవ ? మన రాత బాగాలేదు. కాస్త తగ్గి ఉండటం నేర్చుకో."

మధు ఛీత్కరించుకున్నాడు. వాడికి మితిమీరిన కోపం వచ్చేసింది—"ఛీ! నువ్వు ఎప్పుడూ యింతే ! నీ కేమీ తెలీదు. అస్తమానూ నన్నే తిడతావు. నిన్న నాకు ఒక్క పావలా అడిగితే ఎవ్వరూ ఇవ్వలేదు. నాకు దొరికిన గొలుసు మాత్రం అడగ్గానే యిచ్చేశావు." నిస్సహాయంగా ఏడుస్తూ కేకలేస్తూ వెళ్లిపోయాడు. సావిత్రి మారు మాట్లాడకుండా గదిలోకి వెళ్లి తలుపులు వేసుకుంది.

ఆ సాయంత్రం .... సన్నజాజి అంటుకి బోటు పెట్టటానికి గడ ముక్కలు నరుకుతోంటే మధు వేలు తెగింది. బొటబొటా నెత్తురుబొట్లు దారి పొడుగునా కార్చుకొంటూ సుందరమ్మగారి దగ్గరికి వచ్చాడు. ఆవిడ నెత్తీ నోరూ బాదుకుని మనవడి వేలికి తడిగుడ్డ చుట్టబెట్టింది. ఇంట్లో మరెవరూ మధు వేలు తెగిన సంగతి విననుకూడా వినలేదు. కట్టు కట్టుకు తిరుగుతూన్న మధుని రెండోనాడు సీతాపతే అడిగాడు—"ఏమైందిరా? కట్టు కట్టావ్ ?"

మధు జవాబు యివ్వకముందే విశ్వనాథం అన్నాడు—"వాడు కుదురుగా ఉంటేగా ? ఏమైనా అవుతుంది."

మళ్లీ పలకరించని సీతాపతికి మధు ఏమీ చెప్పలేదు. (సశేషం)